
మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# చెడును పారద్రోలేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోంది

**దుర్గాదేవి అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి..ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి..**

**వనపర్తి క్రైం,అక్టోబర్ 22,ప్రభాతవార్త :** సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి తెలిపారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని సాయుధ దళ పోలీసు కార్యాలయంలో ఆయుధాలు,పోలీసు వాహనాల ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవల్లో ఉంటున్న పోలీసులకు దసరా పండుగ సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని ఆకాంక్షించారు.విధి నిర్వహణలో పోలీసులు ఆయుధాలకు,వాహనాలకు,ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలని బ్రహ్మణులచే మంత్రోచ్చారణాలతో ప్రత్యేక పూజలు చేశారు.దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలకు ఉత్తమసేవలు అందించి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని సూచించారు.అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని తెలిపారు.అదేవిధంగా జిల్లా పోలీసులకు,ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళాధిపతులు,శ్రీనివాస్,అప్పలనాయుడు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్,కొత్తకోట సిఐ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఎస్ఐలు,సాయుధ దళ సిబ్బంది,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఆయుధాలు,వాహనాల పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి

## మన్యంకొండస్వామి వారిని దర్శించుకొన్న దేవాదాయశాఖ అడీషనల్ కమీషనర్

**దేవరకద్ర,అక్టోబరు 22 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారిని ఆదివారం దేవాదాయ ధర్మాధాయశాఖ ట్రిబ్యునల్ అడీషనల్ కమీషనర్ శ్రీనివాసరావు కుటుంబసమేతంగా వచ్చి దర్శించుకొన్నారు. దసరా నవరాత్రుల సందర్భంగా ఆయన కుటుంబసమేతంగా మన్యంకొండకు వచ్చి స్వామి వారిని దర్శించుకొన్నారు.ఈ సందర్భంగా దేవాలయాలనికి వచ్చిన దేవాదాయశాఖ అడీషనల్ కమీషనర్‌కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో స్వామివారిని ఆయన దర్శించుకొన్నారు.అలాగే దేవాలయం అనుబంద దేవాలయమైన శివాలయంలో కూడ ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం చరిత్రను ఆయనకు దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్ వివరించారు. దేవాదాయ ధర్మాధాయశాఖ ట్రిబ్యునల్ అడీషనల్ కమీషనర్ శ్రీనివాసరావు కుటుంబసభ్యులను స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు.వారిపై అక్షింతలు చల్లి ఆశిర్వచనం పలికారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త,చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,ఈఓ శ్రీనివాస రాజు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ముస్లింలకు సంక్షేమ పథకాలు..

**లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన 17వ వార్డు యూత్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 22 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని 17వ వార్డుకు చెందిన యూత్ కాంగ్రెస్ సభ్యులు మతిన్‌తో పాటు 60 మంది మైనార్టీ సోదరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలోనే తమకు గౌరవం దక్కిందని, మైనార్టీ గురుకుల పాఠశాలలు ప్రారంభించి వేలమంది మైనార్టీ పిల్లలకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత విద్య అందిస్తున్నారన్నారు.పేద ముస్లిం కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేలా ఎన్నోసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా బిఆర్ఎస్ వైపే మేము ఉంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు పరుస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా ప్రభుత్వం నుండి లబ్ది చేకూరిందని అన్నారు. మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈసారి ఎన్నికల్లో లక్ష మెజార్టీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి రవిందర్, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, నాయకులు పాలాది రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## మా కాలనీలో వేరే పార్టీకి చోటులేదు..

**కెటిఆర్ నగర్ డబుల్ బెడ్‌రూం కాలనీ ప్రజల తీర్మాణం**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 22 ప్రభాతవార్త :** దయచేసి చెప్తున్నాం. మా కాలనీకి బిఆర్ఎస్ పార్టీ తప్ప మరే పార్టీ నేతలు రావద్దని, ఇక్కడ వేరే పార్టీకి చోటే లేదని తామంతా కారు గుర్తుకే ఓటేస్తామని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కెటిఆర్ నగర్ (డబుల్ బెడ్‌రూం కాలనీ) వాసులు తీర్మాణించారు. ఈ మేరకు వారంతా కాలనీలో ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధికి పట్టం కట్టేందుకు కాలనీ వాసులంతా ఒకే మాటపై నిలుస్తున్నామని వెల్లడించారు. కలలో కూడా ఊహించని విధంగా మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మరోసారి గెలిపించుకుంటామని ఈసారి లక్ష ఓట్లకుపైగా మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. తమ కాలనీలో వేరే పార్టీలకు, ఆయా ఆర్టీ నేతలకు చోటేలేదని కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ తమ కాలనీకి రావద్దని విజ్ఞప్తి చేశారు. పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్. శివరాజ్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాములు, డబుల్ బెడ్‌రూం కాలనీ అభివృద్ధి కమిటి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.




## వివిధ రూపాల్లో అలరించిన దుర్గమ్మ..!!


**- బాలాత్రిపురసుందరి,శైలపుత్రిగా**

**ఆరంభమై రాజరాజేశ్వరి-దుర్గమ్మగా శరన్నవరాత్రులు..**

**- తొమ్మిది రోజులుగా తొమ్మిది రూపాలుగా కొలువుదీరిన దుర్గమాత..**

**- శరన్నవరాత్రుల ముగింపు నేడు..**

**భూత్పూర్,అక్టోబర్ 22,ప్రభాతవార్త :** జగన్మాత దుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రతీ ఏటా అశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజు ఆరంభమై దశమి రోజున ముగిస్తాయి. తొ మ్మిది రోజులు తొమ్మిది రూపా లుగా దుర్గమ్మ దర్శనమిస్తూ భక్తుల్ని అలరించింది.ఆయా గ్రామాలు, పట్టణాల్లో భక్తులు తమ తమ శక్తి కొలది దుర్గమాత విగ్రహాలను తెచ్చి ఆలయాల్లో ప్రతిష్టించి తమ శక్తికొలది కొలిచారు.తొమ్మిది రకాల వస్త్రాల అలంకరణలు,తొమ్మిది రకాల ధాన్యలు,తొమ్మిది రకాల నైవేద్యాలతో తొమ్మిది రూపాలతో దుర్గాదేవి దర్శనమిచ్చింది. తొలిరోజున శైలపుత్రి,బాలాత్రిపుర సుందరిగాను, రెండో రోజున గాయత్రీదేవిగాను,మూడో రోజున అన్నపూర్ణాదేవిగాను,నాల్గోరోజున శ్రీమహాలక్ష్మిగాను,ఐదో రోజున శ్రీమహాలక్ష్మిదేవిగాను,ఆరో రోజున శ్రీసరస్వతీదేవిగాను,ఏడో రోజున శ్రీలలితాత్రిపురసుందరీదేవీగా,ఎనిమిదో రోజున శ్రీదర్గాదేవిగాను దర్శినమిచ్చారు.ఇక నవరాత్రుల్లో చివరి రోజైన తొమ్మిదో రోజున అమ్మవారు రెండు రూపాలుగా దర్శనమిచ్చారు.తొమ్మిదో రోజున మనం మహార్నవమిగా కొలుస్తాము.ఉదయం అమ్మవారు శ్రీమహిషాసుర మర్ధినిగా,మధ్యాహ్నం అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవిగాను తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా,ఇదేరోజు శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులు విశేషంగా ఆరాదించి కొలిచారు.శరన్నవరాత్రులను పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో భక్తులు ముఖ్యంగా మహిళలు అత్యంత భక్తిప్రపత్తులతో ఉపవాస దీక్షలతో కొలిచారు.తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలలో అమ్మవారిని కొలుస్తూ తరించారు.మహిషాసుర మర్ధిని రూపంలో మహిషాసురుని 8చేతులతో సంహరించిందని పురాణాలు చెబుతున్నాయి.తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో కొలిచిన అనంతరం దుర్గాదేవి అమ్మవారి విగ్రహాలను సమీపంలోని కొలను,చెరువులు,కొలనులలో నిమజ్జనం చేశారు.



# అసాధ్యమన్న తెలంగాణను సుసాధ్యం చేశాం..!

**తెచ్చుకున్న తెలంగాణను పునర్నిర్మించుకుంటున్నాం**

**24 గంటల ఇవ్వడం సాధ్యం కాదన్న జానారెడ్డి**

**గత పాలకులు నాలుగు దశాబ్దాల పాటు ప్రాజెక్టుల నిర్మాణాలను సాగదీశారు**

**రూ.3.15 లక్షల తలసరి ఆదాయంతో దేశంలో అగ్రభాగాన నిలిచిన తెలంగాణ**

**మీడియా సమావేశంలో మంత్రి.నిరంజన్ రెడ్డి**

**నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం**

**అందరం కలిసి ఎన్నికల్లో సమిష్టిగా పనిచేద్దాం**

**మాజీ ఎంపీ.రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 22,ప్రభాతవార్త :** ఆసాధ్యమన్న తెలంగాణను సుసాధ్యం చేశామని,తెచ్చుకున్న తెలంగాణను పునర్నిర్మించుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీ.రావుల చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రైతుబంధు,ఉచితంగా 24 గంటల ఇవ్వడం సాధ్యం కాదని జానారెడ్డి అన్నారని విమర్శించారు పాలకులు మూడు,నాలుగు దశాబ్దాల పాటు ప్రాజెక్టుల నిర్మాణాలను సాగదీశారని,ఆచరణలో దాన్ని సాధ్యం చేసి చూయించామని అన్నారు. సంక్షేమ పథకాలతో బలహీనవర్గాలకు అండగా ఉంటుందని, అభివృద్ధి పథకాలతో ఉపాధి లభిస్తుందన్నారు.సగటు సామాన్య జీవులు విద్య,వైద్యం మీద అధిక ఖర్చు చేస్తున్నారని..అటువంటి రంగాలను అభివృద్ధి చేసి పేదలపై ఆర్థిక భారం పడకుండా చేస్తున్నామని పేర్కొన్నారు.రూ.3.15 లక్షల తలసరి ఆదాయంతో తెలంగాణ దేశంలో అగ్రభాగాన నిలిచిందని గుర్తు చేశారు.మహారాష్ట్ర,ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలు తెలంగాణ కన్నా వెనకబడి ఉన్నాయని,ప్రణాళికాబద్ధంగా చేపట్టిన చర్యలు మూలంగానే ఈ అభివృద్ధి సాధ్యం అయిందన్నారు.సకాలంలో ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం మూలంగా ఫలితాలు రాకపోగా వ్యయం పెరుగుతుందని.దీనికి ఉదాహరణ జూరాల ప్రాజెక్టు అని తెలిపారు.సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రెండు తరాలు నష్టపోయిందని..అందుకే శరవేగంగా ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందుబాటులోకి తెచ్చామని వివరించారు.మూడేన్నరేళ్లలో కాళేశ్వరం పూర్తి చేశామని.ప్రాజెక్టుల నిర్మాణం,సాగునీటి రాకతో పల్లెలు కళకళలాడుతున్నాయని అభిప్రాయ పడ్డారు.రూ.200 ఫించను రూ.2016 కు పెంచామని,ప్రజలు కాంగ్రెసఖ గ్యారంటీలు పట్టించుకోరు..తమ బతుకులకు ఎవరు గ్యారంటీ అన్నదే గమనిస్తారని విమర్శించారు.జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ రాష్టానికో వేషం వేస్తున్నాదని.కండ్ల ముందు జరిగిన అభివృద్దిని చూసి ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి సహకారంతో పూర్తి చేశామని..భవిష్యత్ లో ఏమి అవసరమో ఆలోచించి రేపు ముఖ్యమంత్రి సభలో హామీ తీసుకుంటామని అన్నారు.సీఎంసభను అందరూ కలిసి విజయవంతం చేయాలని మంత్రి నిరంజన్ రెడ్డి కోరారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి.నిరంజన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తిలో నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి పట్టంకడతారు..మాజీ ఎమ్మెల్యే రావుల**

వనపర్తిలో నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్దిని చూసి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పట్టంకడతారని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ వాడకం పెరగడమే అభివృద్ధికి సంకేతమని..2014లో తెలంగాణ పునర్విభజనపై అనేక అంశాలు సూచించడం జరిగిందన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో అవి సాకారమయ్యాయని, తెలంగాణలో జరిగిన అభివృద్ధిపై ఇతరరాష్ట్రాల్లో చర్చ జరుగుతున్నదన్నారు. వనపర్తిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీలో గెలిపిస్తామని..అందుకు అందరం కలిసి ఎన్నికల్లో సమిష్టిగా పనిచేద్దామని రావుల పిలుపునిచ్చారు.అంతకు ముందు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ,ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి గార్లను నాయకులు గడమాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటీ శ్రీధర్,శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి,పట్టణ ఎన్నికల ఇంచార్జ్ అరుణ్ ప్రకాషఖ,మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్,జిల్లా గొర్రెల కాపరుల జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్,కౌన్సిలర్లు పుట్టపాకుల మహేష్,పాకనాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ కంపెనీ ఎదుట వాహనాలు ఆపిన రైతులు..!

**ప్రజలపై లాఠీఛార్జి చేసిన పోలీసులు**


**ప్రజలకు, పోలీసులకు మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం**

**గాయపడిన పోలీసులు, రైతులు**

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 22 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా, మరికల్ మండలం, చిత్తనూర్ దగ్గర ఏర్పాటు చేసిన ఇథనాల్ కంపెనీ విష రసాయాలను ట్యాంకర్ల ద్వారా చిత్తనూరు, ఎక్లాస్‌పూర్, జిన్నారం, కన్మనూరు, ఉందేకోడు తదితర గ్రామాల రోడ్లపై వెదజల్లడాన్ని నిరసిస్తూ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని మరికల్, ఆత్మకూర్ హైవేపై శాంతి యుతంగా శనివారం రాత్రి నుండి నిరసన తెలుపుతున్న ప్రజ లపై ఆదివారం నారాయణపేట డీఎస్పీ ఆధ్వర్యంలో వచ్చిన పోలీసులు ప్రజలను రెచ్చగొట్టి వారిపై లాఠీఛార్జ్ చేయడం జరిగిందని నిర్వాహకులు రైతులు తెలిపారు. ఈ లాఠీఛార్జ్‌లో చాలామంది ప్రజలకు తీవ్ర గాయాల పాలయ్యారని దీనికి బిఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. లాఠీఛార్జిలో ఇటు పోలీసులు అటు రైతులకు తీవ్ర గాయాలై ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎటు చూసినా పోలీసులు, ప్రజల అరుపులు, కేకలతో చిత్తనూరు హైవేలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పలువురు రైతులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దీనికంతటికి కారణం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పరిశ్రమ తెచ్చి ప్రజలకు ఉపయోగకరంగా ఒంటుందని చెప్పి అనేక సందర్భాల్లో అన్నట్లు గుర్తు చేశారు. ఆ పరిశ్రమ వెదజల్లే విష రసాయనాల వల్ల కాలుష్యం పెరిగి చేపలు, పక్షులు, జంతువులు, వన్య మృగాలు మరణిస్తున్నాయని, చుట్టు పక్కల పొలాల్లో పనిచేసే కూలీలకు ఊపిరాడక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయాలన్ని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువస్తున్నప్పటికి ఎమ్మెల్యే కాని, ప్రభుత్వ అధికారులు గాని స్పందించలేదన్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం నిరవధిక రిలే ధర్నాలు జరుగుతున్న గేటు దగ్గర ఈ వ్యర్థాలను వెదజల్లే ట్యాంకర్ వెళ్తున్న సందర్భంగా దానిని ఆపి కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించాలని శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఆదివారం మరికల్ మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ఐదుగురు కమిటీగా కంపెనీ యజమానితో మాట్లాడడానికి చర్చలు జరుపుతున్న సందర్భంగా తహసిల్దార్ మాటలను లెక్కచేయకుండా నారాయణపేట డీఎస్పీ వచ్చి రాగానే ప్రజలకేం సమాధానం చెప్పాలని రెచ్చగొడుతూ లాఠీచార్జికి హుకుం జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఈ లాఠీఛార్జిలో చిత్తనూరుకు చెందిన బన్ని యాదవ్ చేయి విరగడం, వాకిటి చింతలయ్య, పద్మమ్మ, ఎక్లాస్‌పూర్‌కు చెందిన మమత, హనుమచంద్రమ్మలకు తలకు గాయాలై కుట్లు పడడం,సుమారు 20మందికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. చిత్తనూరులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమను తక్షణం రద్దు చేయాలని, అరెస్టు చేసిన ప్రజలను తక్షణమే విడిచి పెట్టాలని, పోలీసుల లాఠీచార్జిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడుల్లో మక్తల్ సిఐ రామ్‌లాల్ తలకు గాయమై తీవ్ర రక్తస్రావమైనట్లు చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించనట్లు తెలిపారు. మరికొంతమంది పోలీసులకు కూడా గాయాలైనట్లు ఓ పోలీస్ అధికారి తెలిపారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య చర్చలు జరిపి సానుకూలమైన విధంగా శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కోరుతున్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు



లాఠీఛార్జి జరుపుతున్న పోలీసులు

## విజయదశమి అంటేనే విజయం..

**జిల్లా ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్**

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 22 ప్రభాతవార్త :** దసరా (విజయ దశమి) పండగ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పండగ విజయానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిది రోజులపాటు దుర్గామాతను వివిధ అలంకరణలతో పూజలుచేసి ఉపవాస దీక్షలు చేస్తారని అనంతరం విజయదశమి (దసరా) రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని భక్తిభావాలు విలసిల్లేలా ఈపండగను జరుపుకోవడం ఎంతో శుభపరిణామమన్నారు. దసరా పండగను జిల్లాలో ప్రతిఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపు కోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకాంక్షించారు.ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు నైతిక బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.



## కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదల సంక్షేమం..

**ప్రజలు మార్పు కోరుతున్నారు: మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**




**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 22 ప్రభాతవార్త :** నిరుపేదల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో మహ్మద్ ఇద్రిస్ ఆధ్వర్యంలో ఆదివారం గ్యారంటీ పథకాల గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించడంతో పాటు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. కేవలం తమ అనుచరులకే ఇళ్లు ఇచ్చారని, నిరుపేదలకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో 34 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీ పథకాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి రాగానే గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, నాయకులు రాములు యాదవ్, ఫయాజ్, పీర్ సాదిక్, నాగరాజు, అషు, చంద్రశేఖర్, ఫక్రు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మేల్కొవాలి... తెలంగాణ ద్రోహిని తరిమికొట్టాలి...

**- గ్రామాల్లో అభివృద్ధి శూన్యం...**

**- కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి**

**కల్వకుర్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** రెండు పర్యాయాలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు మోసపోకుండా తెలంగాణ ద్రోహిని తరమికొట్టాలని కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం తలకొండపల్లి మండలం పెద్దూర్ తాండ, దేవునిపడకల్, పడకల్ గ్రామాల్లో కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ఆరు గ్యారెంటీ పథకాల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లోని ప్రతి గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే పేదల సంక్షేమానికి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలతో పాటు వ్యవసాయ భూమిని పంపిణీ చేయడం జరిగిందని, 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రకటించి హామీలన్నింటిని అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500లు, రూ.500లకు సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణించే పథకాన్ని ప్రవేశ పెడుతామన్నారు. ప్రతి సంవత్సరం 15వేల రూ॥లు రైతులకు అందిస్తున్నామని, కౌలు రైతులకు కూడా 12వేల రూ॥లు చెల్లించడం జరుగుతుందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లకు అదనపు గది నిర్మాణానికి రూ.3లక్షల రూ॥లను, ఇంటిస్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు పంపిణీచేయడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నీటిని అమలు చేస్తామన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన దళిత ముఖ్యమంత్రి వ్యవసాయ భూ పంపిణీ, రైతు రుణమాఫీ ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం హామీలను అమలు చేయలేదన్నారు. ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పథకాలను వివరిస్తున్న దృశ్యం



పడకల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల భారీ ర్యాలీ

## రావులపల్లెలో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల..!!





**భూత్పూర్, అక్టోటర్ 22, ప్రభాతవార్త :** భూ త్పూర్ మండలం రావులపల్లెలో శరన్నవ రాత్రుల్లో భాగంగా దుర్గామాత విగ్రహాన్ని స్థానిక సర్పంచి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామస్థులు ప్రతిషించి రోజుకో అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నా రు. మహార్నవమి సందర్భంగా ఆదివారం అ మ్మవారిని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల, వారి కూ తురు ప్రీతి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. గ్రామ మహిళ లు, బాలికలేర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

## కోస్గిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 22 ప్రభాతవార్త :** గుమ్మడి, తంగెడు, పట్టుకుచ్చు, కట్ల, రుద్రాక్ష, గోరింటా, బంతి, పోకబంతి, చామంతి, తామర పువ్వులు ఇలా తీరొక్క పూలతో ఇంటింటి బతుకమ్మను పేర్చి సద్దుల బతుకమ్మ పండగను సంబరంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతికెక్కిన పల్లె సుద్దులతో తీరొక్క పూలతో సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరిసేలా ఆటపా టలతో మహిళలు నిర్వహించుకునే ఏకైక పండగ బతుకమ్మ పండగ కొరకు పెళ్లయిన ఆడపడు చులు పుట్టింటికి వచ్చి కొత్త బట్టలతో, ఆనందోత్సవాలతో దాండియా ఆటలాడుతూ హోరెత్తిం చారు. విద్యాసంస్థలకు సెలవు కావడంతో పిల్లలు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో మంజులరెడ్డి, వసంత, కమలా బాయి, అనంతలక్ష్మి, సరిత, అరుణరెడ్డి, రత్నమాల, శ్రీలత, బీడీల శోభ, అనురాధ, లలితమ్మ, నిర్మల, శశికళ, నిర్మలారెడ్డి, స్వర్ణ, భాగ్యలత, రేఖ, గొల్ల లక్ష్మమ్మ, స్నేహ పాల్గొన్నారు.



## కొమరం భీం 122వ జయంతి

**గండీడ్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కొమరం భీం 122వ జయంతి వేడుకలు నిర్వహించారు. కొమరం భీం 1901 అక్టోబర్ 22న ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని సంకెపల్లి గ్రామంలో జన్మించాడు. 15 ఏళ్ల వయస్సులో అటవిశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా కొమరం భీం కరిమేర ప్రాంతంలోని సరదాపూర్‌కు వలస వెళ్లారు. కొమరం భీం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడి అడవిని జీవనోపాధిగా చేసుకుని అన్నిరకాల నిజాం అధికారులను ఎదిరించాడు. నవాబు సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, ఉపాధ్యాయులు మాలె రమేష్, సీనియర్ నాయకులు ర్యాగారి శ్రీనివాస్‌రెడ్డి, చిన్నవార్వాల్ గడ్డమీది శ్రీనివాస్, పకీరయ్య, హస్నాబాద్ వెంకటయ్య, ర్యాగారి రామ్‌రెడ్డి, గండీడ్ భీమయ్య, బద్దుల రాములు, మహెందర్, భక్తిమల్ల మొగులయ్య, కొప్పుల మాసయ్య, చెన్నయ్య ఉన్నారు.



## అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన కమాండెంట్

### పూజలో పాల్గొన్న భక్తులకు ఉచిత అన్నదానం

**ఇటిక్యాల, అక్టోబరు 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లోని దుర్గామాత ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం కమాండెంట్ ఎన్.వి. సాంబయ్య ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ సిబ్బంది, ప్రజలపై ఉండాలని అమ్మవారిని కోరుకు న్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న భక్తులకు ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించి భక్తలకు వడ్డించిపెట్టారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం, రిజర్వు ఇన్స్‌పెక్టర్‌లు రాజు, రాజారావు, వెంకటేశ్వర్లు, గోపాల్, సయ్యద్‌పాషా ఇతర అధికారులు సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఈవీఎం గోదాం పరిసరాలలో భద్రత చర్యలు తీసుకోవాలి..

### అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్


**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 22 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని ఈవిఎం గోదామ్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఆదివారం పరిశీలించారు. సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోడౌన్ నుండి మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలను తరలించగా జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్లలో ర్యాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లు 355, బ్యాలెట్ యూనిట్లు 355, వివి ప్యాట్లు 397ను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చారు. ఈవిఎం గోదాములకు గట్టి భద్రత ఏర్పాట్లు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీకి ఎంపికైన విద్యార్థులకు ఘనసన్మానం



**కృష్ణ, అక్టోబరు 22 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం గుడెబల్లూరు గ్రామానికి చెందిన నూతన యురం బొల్లా బొడిసురేష్, యర్మల్ ఆంజనేయులు, కాకి తారేశ్ వీరు ముగ్గురు ఆర్మీలో సెలెక్ట్ అయ్యారు. గుడెబల్లూరు గ్రామానికి చెందిన ముగ్గురు సెలెక్ట్ కావడం అలాగే నారాయణ పేట జిల్లాకే గర్వకారణం అన్నారు. వీరిని ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి జిల్లా కమిటి తరపున ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఘనంగా సన్మానించారు. అలాగే బొబ్బిలి తిమ్మప్పకు జూనియర్ లైన్‌మెన్‌గా ఉద్యోగం వచ్చిన సందర్భంగా తిమ్మప్పను కూడా సన్మానించాల్సి ఉండగా అందుబాటులో లేకపోవడంతో సాయంత్రం సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి కర్రెప్ప అలియాస్ కళ్యాణ్, గుడెబల్లూరు టిఆర్ఎస్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జి. వెంకటేష్, కృష్ణ మండల నాయకులు యర్బాప్ రంగప్ప, గుడెబల్లూరు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కావలి బాలు, పస్పుల వెంకటేష్, వెంకటేష్, చిన్న ఈరప్ప, తాయప్ప, బిచ్చమొల నర్సప్ప పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పథకాలు..



**చిన్నచింతకుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ పథకాలు కార్యక్రమంలో భాగంగా డిసిసి అధ్యక్షులు జిఎంఆర్ సతీమణి కవిత మధుసూదన్‌రెడ్డి గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల సంక్షేమం జరుగుతుందని ఆమె వివరించారు. డబుల్ బెడ్‌రూం ఇల్లు, బిసి, మైనార్టీ, దళితబంధు పథకాలను పార్టీ నాయకులకు అందించి నిజమైన లబ్ధిదారులను మోసం చేశారని ఆమె వివరించారు. కాంగ్రెస్ వస్తేనే అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరెందర్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు ఎస్. వెంకటేష్, నాయకులు జాకీర్, ఎద్దుల మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రతాప్, శేఖర్, ఆత్మలింగం, పరమేష్, గుండన్న, గూడూరు శేఖర్, శ్యాంసోన్, డి. వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గామాత అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత అమ్మవారు..

### -భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న దేవి శరన్నవ రాత్రి వేడుకలు



దేవరకద్రలో కనకదుర్గామాత అలంకరణలో దుర్గామాత అమ్మవారు

**దేవరకద్ర, అక్టోబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు ఆదివారం ముమ్మరంగా కొనసాగాయి. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్టించి గత కొన్ని రోజులుగా ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈసందర్భంగా దేవరకద్ర, లక్ష్మీపల్లి కనకదుర్గా మాత, కౌకుంట్లలలోని ఆలయాలలో అమ్మవారు ప్రతిరోజు వివిధ అలంకరణలలో భక్తకోటికి దర్శనమిస్తున్నారు. దాదాపు 9 రోజుల పాటు అమ్మవారిని సాంప్రదాయ రీతిలో పూజలు చేయడానికి ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.

**దేవరకద్రలో వాసవిమాత అలయంలో..**

దేవరకద్రలో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారు ఆదివారం కనకదుర్గామాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారికి అబిషేకం కార్యక్రమంతో పాటు పలు పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ దేవాలయంలో కూడ ప్రతి రోజు అమ్మవారు వివిద అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలాగే కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్య శెట్టి, గుద్దేటి మంజుల రాణి, హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా దేవరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు దుర్గామాత అమ్మవారు ఈ వివిధ అలంకరణలో దర్శనమిస్తున్నారు. దీనికి గాను స్థానిక పోచమ్మగుడి వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి సర్వాంగసుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొని దుర్గామాత మండపం నిర్వహకులను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి అభినందించారు.



వాసవిమాత అలయంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు



దుర్గామాత పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు వాసవిమాత

**లక్ష్మీపల్లిలో సరస్వతీదేవి అలంకరణలో..**

దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా దుర్గామాత అమ్మవారు ఆదివారం అలంకరణలో దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి, పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. కౌకుంట్లలో దుర్గామాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మఠం సురేశ్‌స్వామి అమ్మవారికి పలు పూజలు నిర్వహించారు. అలాగే కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడపడుచుల పండుగ : ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ



భారీ బతుకమ్మతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సతీమణి విజయమ్మ



బతుకమ్మ ఆడుతూ మహిళలను ఉత్సాహపరుస్తున్నఎమ్మెల్యే

**వీపనగండ్ల, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సతీమణి విజయమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బస్టాండ్ ఆవరణలోని దుర్గామాతను, కచేరి దగ్గర అమ్మవారిని దర్శించుకున్నారు. రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంద మల్లయ్య ఆధ్వర్యంలో బతుకమ్మను కో ఆప్షన్ సభ్యురాలు మౌలానా బి రజాక్ ఆధ్వర్యంలో అలంకరించిన బతుకమ్మతో, విలేకరి రవీందర్ దాస్ అలంకరించిన బతుకమ్మలతో మహిళలను ఉత్సాహపరుస్తూ వారితోపాటు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయ పండుగ అని మహిళలు ఉదయాన్నే లేచి తీరొక్క పువ్వులతో రకరకాల పువ్వులను సేకరించి బతుకమ్మను అందంగా అలంకరించరని మహిళలను ప్రశంసించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి సంవత్సరం ప్రభుత్వమే ప్రతి నియోజకవర్గానికి బతుకమ్మ కోసం నిధులు కేటాయించి మహిళలు ప్రోత్సహించారని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా విద్యార్థులతో, మహిళలతో, యువతులతో కలిసి బతుకమ్మ ఆడుతూ అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, కో ఆప్షన్ సభ్యురాలు మౌలానా బీ రజాక్, బిఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకుడు ముంత శివ యాదవ్, ధారాసింగ్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసుల గొంతుక కొమురం భీం జయంతి..



కొమురం భీమ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

**వనపర్తి క్రైం, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ఆదివాసుల గొంతుక కొమరం భీమ్ మని ప్రజా వాగ్దేయకారుడు రాజా రామ్ ప్రకాష్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో ఆదివారం కొమురం భీమ్ 122వ జయంతి వేడుకలను టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల ఆడవిలో పుట్టి పెరిగి అక్కడే చనిపోయే వరకు అడవియే ప్రపంచం అడవిలోని ఆదివాసులు కొండదేవర కొయ్యదేవర, సూర్యభగవానుని తమ ఆరాధ్యదైవాలుగా నమ్ముతారని పేర్కొన్నారు. తెల్లదొరలను, నిజాములను, రజాకార్లను, దేశముఖ్ లను దొర భూస్వాములు, పటేల్ పట్వారిలను ఎదిరించిన గొప్ప పోరాట యోధులని కొనియాడారు. ఆదివాసిలు జల్ జంగల్ జమీన్ మనది అనే నినాదంతో గోండులు, లంబాడీలు, బోయలు, చెంచులను సంఘటితపరచి పోరుబాటలో నడిపించారని తెలిపారు. మా గూడెంలో మా రాజ్యం అనే నినాదంతో గిరిజనులందరిని ఏకం చేసి ప్రభుత్వం పై సమరం సాగించిన పోరాట యోధుడన్నారు. ఆదివాసులు మహా పోరాటయోదుల స్ఫూర్తితో నగారా మోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి, కవి శ్రేష్టుడు, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ గంధం నాగరాజు, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు తగవుల వెంకటస్వామి, ధండోరా రాష్ట్ర నాయకులు నందిమల్ల దప్పు నాగరాజు, ఉపాధ్యాయులు బాలేమియా, విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు పరమేశ్వర చారి, గంగాధర్ చారి, సత్యం చారి, కిరణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సాధ్యం కాని హామీలతో వచ్చే కాంగ్రెస్‌ను నమ్మొద్దు..

### ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
### గెలుపులో యువత ముందుండాలి
### యువ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఆల వెల్లడి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

**చిన్నచింతకుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త :** కెసిఆర్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ యువ సమ్మేళనం సభలో పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ మేనిఫెస్టోను యువత అవగాహన కలిగి గ్రామాలలో ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓట్లు వేసేలా పని చేయాలని ఆయన సూచించారు. గ్రామాలలో గడప గడపకు వెళ్లి కెసిఆర్ సారథ్యంలో చేసిన అభివృద్ధిని వివరించి ఓట్లను అభ్యర్థించాలన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని ప్రతి గ్రామంలోకి వెళ్లి ప్రజలకు వివరించే బాధ్యతను యువత తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని ప్రతి గడపకు రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించామన్నారు. సంక్షేమ పథకాలు పొందిన ప్రతి కుటుంబం కెసిఆర్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ గెలుపులో యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని 50 గ్రామాలకు బిటి రోడ్లు వేశామన్నారు. ఎడారిలా ఉన్న ఊకచెట్టువాగును, చెక్ డ్యాంలను నిర్మించి జీవనదిలా మార్చామన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కెసిఆర్ మేనిఫెస్టోకు రూపకల్పన చేశారన్నారు. కెసిఆర్ మేనిఫెస్టోను ప్రకటించగానే ప్రతిపక్షాలలో వణుకు పుట్టింది అన్నారు. సాధ్యంకాని హామీలతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో అలాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేసేందుకు గ్రామాల్లోకి వస్తున్నారని వారి మాయలో పడకుండా యువత ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు అండగా ఉంటూ చేయూతనందిస్తానన్నారు. నేటినుంచి కెసిఆర్ మేనిఫెస్టోను గడప గడపకు తీసుకెళ్లాలని యువతను కోరారు. అంతకు ముందు మండల కేంద్రంలో నియోజకవర్గ యువత భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో బిఆర్ఎస్ యువనేతలు ఎమ్మెల్యే ఆలను గజమాలతో సత్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం జడ్పీ చైర్మన్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి వట్టెం రాజేశ్వరి రాము, మార్కెట్ వైస్ చైర్మన్ దశరథ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కోటరాము, యూత్ మండల అధ్యక్షులు లంకాల రాఘవేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా యూత్ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సాతర్ల గ్రామ యువకులు



మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల పరిధిలోని సాతర్ల గ్రామ యువకులు

**ఇటిక్యాల, అక్టోబరు 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాతర్ల గ్రామానికి చెందిన 50 మంది యువకులు ఆదివారం శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2 లక్షల రుణమాఫీ, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, ప్రతి మహిళకు నెలకు రూ. 2500లు, రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరానికి 2 పంటలకు కలిపి 15 వేల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని వచ్చేనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి, పార్టీలో చేరిన వారిలో ఆంజనేయులు, వీరేష్, రాధాకృష్ణ, ఖలీల్, మద్దిలేటి, రాజేష్, వెంకటేష్‌గౌడ్, లింగన్న, శేఖర్ పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన గద్వాల దేశి డీలర్స్





**ధరూర్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** ప్రొ॥ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం కృషివిజ్ఞాన కేంద్రం పాలెంను క్షేత్ర పరిశోధనలో భాగంగా దేశి ట్రైనర్ సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో గద్వాల డిసి డీలర్స్ సందర్శించారు. ఈ సందర్భంగా కెవికె పాలెంలో ఉన్న భూసార మట్టి పరీక్ష కేంద్రాన్ని, విత్తనశుద్ధి కేంద్రాన్ని, వర్మీ కంపోస్టు ఏ విధంగా తయారు చేయాలి అని వివరించారు. అదేవిధంగా మేలైన విత్తనాలను నూతన వంగడాల గురించి వివరించారు. వాతావరణ కేంద్రం, వ్యవసాయానికి పని కొచ్చే నూతన యంత్రాల గురించి వివరించారు.

## మృతురాలి కుటుంబసభ్యులకు పరామర్శ




**దేవరకద్ర, అక్టోబరు 22 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం పేరూర్‌లో ఇటీవల మృతిచెందిన కటగౌని వెంకటమ్మ కుటుంబసభ్యులను ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలు దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారులు వెంకటేష్, తిరుపతయ్యలతో పాటు ఆర్మీ శ్రీనివాసులు, వెంకటేష్, బుచ్చన్న, రాములు, శ్రీకాంత్, రాజు, కమ్మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత..



**గండీడ్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు గండీడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1998,1999 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్రులందరు కలసి తమతో పాటు చదువుకున్న పులికొండయ్య భార్య అనారోగ్యంతో మృతి చెందారు. స్నేహితుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న తోటి మిత్రులు స్నేహితుని కుటుంబానికి ఒక లక్ష 65 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహితుడు పులి కొండయ్య కోరిక మేరకు ముగ్గురు పిల్లల భవిష్యత్తు కోసం ఎల్ఐసిలో ఫిక్స్ డిపాజిట్ చేసి వారికి బాండ్ పేపర్లు అందజేశారు. కార్యక్రమంలో మాలెల వెంకన్నగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్యగౌడ్, తిరుపతయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుతోనే మలుపు..



**బిజినేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన 6 హామీలే అధికారంలోకి తీసుకొస్తాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. పాలెం గ్రామంలో ఆదివారం బాలాజీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి, రైతుభరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలతో పేదల జీవితాలకు వెలుగులు వస్తా యని చెప్పారు. ఖానాపూర్ మత్స్యకార్మిక సంఘం అధ్యక్షులు మస్కూరి బంగారయ్య ఆధ్వర్యంలో మత్స్యకారులు కాంగ్రెస్ పార్టీలో పెద్ద సంఖ్యలో చేరారు. పాలెం, కల్వకుంట తండా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వట్టెం సర్పంచ్ అమృతరెడ్డి, మాజీ ఎంపీపీ ఎద్దుల రాములు, మాజీ సర్పంచ్‌లు గంగనమోని తిరుపతయ్య, దేవం కొండ రామచందర్; కొండయ్య, మాజీ ఎంపీటీసీలు తిరుపతయ్య, సరోజ, మాన్యనాయక్, ఉప సర్పంచ్ చిక్కొండ రాములు, కాంగ్రెస్ నాయకులు దారెడ్డి హన్మంత్‌రెడ్డి, గోవిందు రామకృష్ణ, గోపాల్‌రెడ్డి, కత్తి ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మున్సిపల్,ఎంపిపి చైర్మన్లు..!!



**భూత్పూర్,అక్టోబర్ 22,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలోని తాటిపర్తి గ్రామంలో స్థానిక సర్పంచి ఆకుల వెంకటయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్ట పరిచేందుకు గ్రామ స్థాయి కార్యాలయాల ఏర్పాటు అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు,సర్పంచులు బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో పని చేయాలని కోరారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అభివృద్ధి,సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారని,ఈ సారి ఆల గెలిపించి హ్యాట్రిక్ సాధించేలా కృషిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,పార్టీ సీనియర్ నాయకుడు సత్తూర్ నారాయణగౌడ్,ఆకుల రాములు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పర్వతాలు,నాయకులు తిరుపతయ్య, మద రాఘవేందర్,అంజనేయులు,దర్శనం శివకుమార్,తెలుగు శేఖర్,వంగూర్ కేశవులు, పాలకొండ రాములు,గోపి,కేశవులు,లవయ్య,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులే బాగుపడుతారు...

**-కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే సకల జనులు బాగు పడుతారు:కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**



**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులే బాగుపడుతారని, కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే సకలజనులు బాగుపడుతారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం తిమ్మాజిపేట మండలం హనుమాన్‌తాండ, ఇప్పలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పొందుపరిచిన పథకాల గురించి ఇంటింటికి తిరుగుతూ రాజేష్‌రెడ్డి అవగాహన కలి ంచారు. ఈ సందర్భంగా రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ రూ.500లకు అందజేస్తామన్నారు. ప్రతి ఇంటికి గృహజ్యోతి క్రింద 200 యూనిట్లు ఉచితంగా కరెంట్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఉంటే రూ.5లక్షలు, రైతు భరోసా క్రింద ప్రతి సంవత్సరం కౌలు రైతుకు రూ.5వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, యువ వికాసం క్రింద విద్యార్థులకు రూ.5లక్షలు, విద్య భరోసా కార్డు ఇస్తుందన్నారు. అంతే కాకుండా చేయూత క్రింద రూ.4వేల ఫించన్, రూ.10లక్షల ఆరోగ్య శ్రీభీమా అందజేస్తుందన్నారు. ప్రజలకు చేరవయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పథకాలను చేకూర్చిందన్నారు. అనంతరం ప లువురు నాయకులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## బతుకమ్మ ఆడపడుచుల పండుగ : ఎమ్మెల్యే సతిమణి

**వీపనగండ్ల,అక్టోబర్ 23,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సతీమణి విజయమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బస్టాండ్ ఆవరణలోని దుర్గామాతను,కచేరి దగ్గర అమ్మవారిని దర్శించుకున్నారు.రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మను కో ఆప్షన్ సభ్యురాలు మౌలానా బి రజాక్ ఆధ్వర్యంలో అలంకరించిన బతుకమ్మతో,విలేకరి రవీందర్ దాస్ అలంకరించిన బతుకమ్మలతో మహిళలను ఉత్సాహపరుస్తూ వారితోపాటు బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయ పండగ అని మహిళలు ఉదయాన్నే లేచి తీరొక్క పువ్వులతో రకరకాల పువ్వులను సేకరించి బతుకమ్మను అందంగా అలంకరించరని మహిళలను ప్రశంసించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి సంవత్సరం ప్రభుత్వమే ప్రతి నియోజకవర్గానికి బతుకమ్మ కోసం నిధులు కేటాయించి మహిళలు ప్రోత్సహించారని ఈ సందర్భంగా అన్నారు.అదేవిధంగా విద్యార్థులతో,మహిళలతో,యువతులతో కలిసి బతుకమ్మ ఆడుతూ అందరిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు,ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్,కో ఆప్షన్ సభ్యురాలు మౌలానా బీ రజాక్,బిఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి,బిఆర్ఎస్ యువ నాయకుడు ముంత శివ యాదవ్,ధారాసింగ్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ప్రతి గడపను తట్టండి

**పానుగల్,అక్టోబర్ 22,ప్రభాత వార్త :** టిఆర్ఎస్ పార్టీలోని ప్రతీ కార్యకర్త గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలన్ని..గడపగడపకు వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర రైస్ మిల్ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు రాము యాదవ్ అధ్యక్షతన ఎంపీపీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో రెండు సంవత్సరాలు కరోనాతో ఒక్క నియోజకవర్గమే కాకుండా దేశవ్యాప్తంగా అభివృద్ధి కుంటుపడిందని..అన్నారు మూడు సంవత్సరాలలో 20 ఏళ్ల అభివృద్ధిని చేసి చూపించానని కళ్ళ ముందు అభివృద్ధి కనబడుతుంటే ప్రతిపక్ష నాయకులు విమర్శించడం ఎంత వరకు సభ వంతు ఆయన ప్రశ్నించారు సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని జరిగిన అభివృద్ధిని ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాల్సిందిగా కార్యకర్తలను సూచించారు.కొన్ని సంవత్సరాల పాటు మంత్రిగా అధికారం చలాయించి నియోజకవర్గం స్వలాభం కోసం చేయని మోసం చేయని కుట్రలు లేవన్నారు.సీఎం కేసీఆర్ ను ప్రశ్నించే స్థాయి జూపల్లి కృష్ణారావుకు లేదన్నారు.గతంలో మంత్రిగా పనిచేసిన సమయంలో సీఎం కేసీఆర్ ముందుకు వెళ్లి అభివృద్ధి కోసం నిధుల మంజూరు కోసం నోరు విప్పని చరిత్ర తనది కాదన్నారు.గతంలో ఏమాత్రం అభివృద్ధి జరిగిందో గ్రామాలకు వెళ్లితే తెలుస్తుందన్నారు.ఇటీవల మండల కేంద్ర సమీపంలో రామన్నగట్టు రిజర్వాయర్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు అలాగే ప్రధాన రహదారుల్లో రోడ్ల విస్తరణ లాంటి కార్యక్రమాలు ప్రజల సహకారంతో పూర్తిచేసుకోగలిగామన్నారు కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని.ఊరుకునేది లేదని హెచ్చరించారు ప్రతి కార్యకర్త కంకణబద్ధంతో టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఈ నెల రోజులు,పట్టు విడువులకు పోకుండా కృషి చేయాలన్నారు నవంబర్ 5వ తేదీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఏకకాలంలో ఇంటింటి ప్రచారం నిర్వఇంచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అంతకుముంతు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావుతో పాటు మండల నాయకులు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తగ్రామాలలో ప్రతిరోజు ఇంటింటికి తిరిగి బీరం హర్షవర్ధన్ రెడ్డి,గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి తాలుకా మార్కెటింగ్ వైస్ చైర్మన్ సోమనాథ్ నాయక్,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకటయ్య నాయుడు మార్కెటింగ్ డైరెక్టర్లు దామోదర్ రెడ్డి సంగణమోని శేఖర్ విండో వైస్ చైర్మన్ బాలయ్య,ఎస్టీ సెల్ నాయకులు చంద్రశేఖర్ నాయక్ మాజీ డైరెక్టర్ రఘుపతి నాయుడు,దేవేంద్రం దశరథ నాయుడు సాయికుమార్ రెడ్డి తిరుపతి నాయుడుతోపాటు ఆయాగ్రామాలసర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత..!

**-దుర్గాదేవీ అలంకరణలో వాసవీమాత**
**-102 యజ్ఞకుండాలతో శత చండీయాగం**
**-ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలుగాలని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు దైవభక్తి దైవచింతన కలిగి ఉండాలని, దేవీ కృపకు పాత్రులు కావాలని ఆ జగన్మాత ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని ఆయన అకాంక్షించారు.వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న 53వ దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 8వ రోజు ఆదివారం దుర్గాదేవీ అలంకరణలో వాసవీమాత భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రాత:కాల పూజా, గోపూజ, విశేష పూజా, దంపతులచే అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష అభిషేక పూజా మరియు సామూహిక పూజతో పాటు సర్వేజన సుచనోభవంతుగా 102 యజ్ఞంకుడాలతో 200 మంది దంపతులు శత చండీయాగం వేద పండితులు, పాండు రంగ శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీప్ ఆచారి, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి బిల్లకంటి కిరణ్‌కుమార్‌లతో పాటు పలువురు హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు, చండీ, హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మి నారాయణ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయన్నారు. వాసవీమాత అనుగ్రహానికి ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని ఆయన పేర్కొన్నారు. అచల లోక పావనిగా వాసవీమాత భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదించునని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాలకు హాజరైన ప్రముఖులను ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి మెమెంటోలను బహుకరించారు. అనంతరం ఓం శ్రీ రక్ష కోలాట బృందం వారిచే మాస్టర్ బంగారు బాబు ఆధ్వర్యంలో అమ్మోరు శక్తి స్వరూపాలు నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. నిత్యం నిర్వహించే పూజా కార్యక్రమాల్లో విశేషంగా భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించడం హర్షనీయమని ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9 రోజుల పాటు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పట్టణ ఆర్యవైశ్యులు మరియు అన్ని వర్గాల ప్రజలు పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఆయా మండలాల అధ్యక్షులు, సభ్యులు వాస ఈశ్వరయ్య, హకీం మురళి, శ్రీరాములు, మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్యతో పాటు శ్రీనివాస సిండికేట్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, పలు మహిళా సిండికేట్లు, పట్టణ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో మహాచండి యాగం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ దంపతులు పలువురు నాయకులు



ఉత్సవాల్లో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు



ఉత్సవాలకు హాజరైన అమరవాది లక్ష్మినారాయణతో పాటు పలువురిని సన్మానిస్తున్న దృశ్యం



102 యజ్ఞంకుడాలతో 200 మంది దంపతులు శత చండీయాగం నిర్వహిస్తున్న దృశ్యం

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

**రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం.**
**మహిళలకు 500 కే వంట గ్యాస్ సిలిండర్.**
**ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తాం.**
**ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం.**
**వృద్దాప్య పెన్షన్లు 4000 ఇస్తాం.**
**పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్.**

**అమరచింత,అక్టోబర్ 22,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ అన్నారు.ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో తిరగబడడం తరిమికొడదాం కార్యక్రమం నిర్వహించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఎస్సీ కాలనీలో పూరి గుడిసెలో నివసిస్తున్న కుటుంబాని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇల్లు మంజూరు చేస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలలో దళిత,గిరిజనులకు మూడెకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో దళితులను మోసం చేయడానికి దళిత బంధు పథకం అమలుచేసి ఓట్లు దండుకోవడానికి కుట్ర పన్నుతున్నారని మరోసారి దళితులు మోసం పోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన దళితులను కోరారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని కలలు కన్నా నిరుద్యోగులకు నిరాశ మిగిలిందని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేశారని ఆయన అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే రైతులకు రెండు లక్షల రుణమాఫీ,ఉద్యోగాలు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత పయనం,ఇండ్లు లేని పేదలకు 5 లక్షలు కాంగ్రెస్ ఇస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఆయ్యో ఖాన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్,విష్ణు,హనుమంతు నాయక్,లక్ష్మీ కాంత్ రెడి,ప్రకారం,తిరుపతి,తౌఫిక్,గడ్డం శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## భక్తి శ్రద్ధలతో చండీ హోమం...

**కల్వకుర్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**దేవీ శరన్నవరాత్రోత్సవాలు కన్నుల పండువగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో చండీ హోమం నిర్వహించారు. 5 మంది పండితులు హోమాన్ని 5 గంటల పాటు నిర్వహించారు. హోమ కార్యక్రమంలో 50 జంటలు పాల్గొని అత్యంత నియమ నిష్టలతో హోమ యజ్ఞ కార్యక్రమాన్ని పూర్తిగావించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖశాంతులు విరజిల్లుతాయని ఆలయఫౌండర్ ట్రస్టీ చైర్మన్ జూలూరిరమేష్‌బాబు అన్నారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు కుటుంబ సభ్యులు దుర్గాదేవీని దర్శిం చుకొని పత్యేక పూజలు నిర్వహించారు. వాసవీమాతను భక్తితో పూజించి కొలిస్తే ఆ ఇంట్లో సుఖశాంతులతో పాటు అష్టయిష్వర్యాలు సమకూరుతాయన్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందని జూలూరి రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు.అమ్మవారికి, పరివార దేవతలకు అబిషేకాలు,ప్రాత:కాల పూజలు ఆలయ పండితులు నిర్వహించారు. దంపతుల చేత అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం గీత ప్రచార సమితి కల్వకుర్తి బృందం ఆధ్వర్యంలో భగవద్గీత, విష్ణు సహస్రనామ, లలితా సహస్రనామ, హనుమాన్ చాలీసా, సామూహిక పారాయణాలు చేపట్టారు. భక్తులకు నాగ శివలక్ష్మి వారిచే ధార్మికోపన్యాసం చేశారు. ప్రదోష పూజలు, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణల కార్యక్రమాలను భక్తులకు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు కార్యదర్శి శ్రీధర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అశోక్, కార్యదర్శి రాఘవేందర్, రాము, కోశాధికారులు డాక్టర్ శ్రీనివాస్, కోటేశ్వర్, వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, పురుషులు పాల్గొన్నారు.





దుర్గాదేవీ అలంకరణలో అమ్మవారు, చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## మన్యంకొండలో కన్నులపండువలా శేషవాహనసేవ..

**- అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం**
**- శేషవాహనంపై భక్తులకు స్వామివారి దర్శనం**

**దేవరకద్ర,అక్టోబరు 22 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు శేషవాహనంపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అయితే విశేదినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వారి శేషవాహనసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి శేషవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అళహరి వంశీయుడు అళహరి రామకృష్ణ స్వామి వారికి మహామంగళహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం స్వామివారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు.అక్కడవివిదపూజలను నిర్వహించారు.ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో శేషవాహనసేవ సందర్భంగా స్వామి వారు శ్రీదేవిభూదేవి సమేతంగా శేషవాహనంపై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామి వారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారి శేషవాహనసేవ నిర్వహిస్తున్న పురోహితులు



## ఘనంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు...



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గామాత పూజలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన, సహస్రనామాలు చేపట్టారు. అజిలాపూర్ గ్రామానికి చెందిన వాస అరుణ్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు జూలూరి సైదులు, సంతోష్, కుమారస్వామి, అనిల్‌తో పాటు మహిళా భక్తులు తదితరులు ఉనా న్నరు.

## శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి వితరణ

**మల్దకల్,అక్టోబరు 22 ప్రభాతవార్త :** గద్వాల వాస్తవ్యులు శ్వేతా నరసింహులుగౌడ్ శ్రీ తిమ్మప్పస్వామికి వెండి కవచముల తయారీ నిమిత్తం వెండి సేకరణలో భాగంగా వారు ఆదివారం స్వామివారికి 133 గ్రాముల వెండిని సమర్పించారు. వారికి ఆలయ పట్వారి అరవిందరావు శేషవస్త్రంతో సన్మానించారు. వెండిని స్వామిపాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళి, చంద్రశేఖర్‌రావు, బాబురావు, మురళిగౌడ్, భూమిశీను, మధుసూధనాచారి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం..

**వెల్దండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** క్రీడల ద్వారా శారీరక దేహ ధారుడ్యం పెంపొందడంతో పాటు మానసిక ఉల్లాసం చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గున్నెళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాచూర్ ప్రీమియర్ లీగ్ సీజన్-3 పోటీలు కొనసాగుతున్నాయి. ఆదివారం చివరి రోజు నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో పీబీకే ఎస్ జట్టు మొదటి విజేతగా, స్వచ్ఛ భారత్ ద్వితీయ జట్టు, తృతీయ స్థానంలో రాహుల్‌గాంధీ జట్టు నిలిచారు. మొదటి విజేతకు రూ.30వేలు, ద్వితీయ విజేతకు రూ.20వేలు, తృతీయ విజేతకు రూ.10వేల చొప్పన నగదుతో పాటు షీల్డ్‌లను కాంగ్రెస్ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్, హరికిషన్‌నాయక్‌తో పాటు అన్నదానం సంతోష్‌చారిలు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వెంకట్రావ్, శ్రీశైలం, ప్రశాంత్, రాజు,శ్రావణ్, కృష్ణమాచారి, రాజు, శేఖర్, వెంకటేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



